విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

శుక్రవారం 18 మార్చి 2025 8 పేజీలు

ఒంగోలు సమీపంలో ఎయిర్‌పోర్ట్

- గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిన కేంద్రం
- భూ సేకరణకు నిధులు మంజూరు
- రాష్ట్రంలో ఏడు పోర్టులు మంజూరులో 'ఒంగోలు'కు స్థానం
- ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ, ఎమ్మెల్యే
- స్థానికుల్లో హర్షాతిరేకాలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఒంగోలు సమీపంలోని కొత్తపట్నం మండలం ఆలూరు, అల్లూరు, గాజుపాలెం గ్రామాల మధ్యలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ఏడు మినీ ఎయిర్‌పోర్టులు మంజూరు కాగా వాటిలో కుప్పంతో పాటు ఒంగోలు కూడా చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పరిపాలన పరమైన అనుమతులు ఇస్తూ గజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అంతేకాకుండా రాష్ట్రంలో మంజూరైన ఏడు ఎయిర్‌పోర్టులకు సంబంధించిన 1500 కోట్లు అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ చేయగా దీనిలో ఒంగోలు సమీపంలోని ఎయిర్ పోర్టుకు 110 కోట్లు కేటాయించారు. వీలైనంత త్వరగా భూ సేకరణ పనులు పూర్తి చేసి ఎయిర్‌పోర్టు నిర్మాణం చేపట్టనున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ గురువారం సాయంత్రం తనను కలిసిన విలేకరులతో పేర్కొన్నారు. ఒంగోలు సమీపంలో కొత్తపట్నం మండలంలో ఎయిర్ పోర్టు కోసం గత కొన్ని సంవత్సరాల నుంచి ఒంగోలు మిగతా 2 లో ...

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు

జయప్రదం చేయండి

మే 15 నుంచి 18 వరకు నిర్వహణ

ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ పిలుపు

2లో

పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించాలి

ఎస్పీ ఏ.ఆర్ దామోదర్

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : పేదల సొంతింటి కల నెరవేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనంగా ఆర్థిక సహాయం అంద చేస్తున్నందున, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, గృహ నిర్మాణ శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లాలో చేపట్టిన గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి జూన్ మాసంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహాలకు సాముహిక గృహ ప్రవేశాలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో మే, 31 వతేదీ నాటికి జిల్లావ్యాప్తంగా 8 వేల 839 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కేవలం 2 వేల 686 ఇళ్ల నిర్మాణం మాత్రమే పూర్తి అయ్యిందని, 6,153 ఇళ్లు నిర్మించాల్సి ఉందన్నారు. ప్రస్తుత వేసవిలో ఇళ్ల నిర్మాణానికి అనుకూలమైన వాతావరణం ఉంటుందని ఇంజనీరింగ్ సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : పరిశ్రమల స్థాపనకు అన్ని వనరులు, అనుమతులు సమకూర్చాలని కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. పరిశ్రమల ప్రోత్సాహక జిల్లాస్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. పరిశ్రమలతో ఉత్పాదకత, ఉపాధి అవకాశాలు, ఆదాయ వనరులు పెరుగుతాయని కలెక్టర్ చెప్పారు. పరిశ్రమలు స్థాపించడానికి ముందుకువచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్నారు. అవసరమైన వనరులు సమకూర్చడం, అనుమతులకు సహకరించాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పలు సూచనలు చేశారు. పరిశ్రమల స్థాపనకు ఇటీవల సింగిల్ డెస్క్ విధానంలో 189 దరఖాస్తులు రాగా, అందులో 171 దరఖాస్తులు అనుమతులు పొందాయన్నారు. పీఎం ఈజిపి పథకం కింద 56 యూనిట్లు స్థాపించాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. రూ.1.53 కోట్ల నిధులతో యూనిట్ల స్థాపన లక్ష్యం కాగా 65 యూనిట్లను ఇప్పటికే ప్రారంభించినట్లు చెప్పారు. లక్ష్యానికి మించి రుణాలు ఇచ్చామని, రూ.2.13 కోట్ల నిధులు వెచ్చించినట్లు తెలిపారు. పీఎం విశ్వకర్మ పథకానికి జిల్లా నుంచి 38 వేల 446 దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని పరిశీలించిన తదుపరి అందులో 4,765 దరఖాస్తులను కేంద్రానికి పంపామన్నారు. 2,916 దరఖాస్తులకు అనుమతులు లభించాయన్నారు. గతంలో పరిశ్రమల స్థాపించి మనుగడ సాగిస్తున్న 41 మంది లబ్ధిదారులకు వివిధ పథకాల కింద రూ.3.0 కోట్ల నిధులు రాయితీ కల్పించాలని ప్రతిపాదిస్తూ జిల్లా కలెక్టర్ ఆమోద ముద్ర వేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,కమిటీ కన్వీనర్ జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వై.రామకృష్ణ పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు కాలరాస్తే చూస్తూ ఊరుకోము

- కార్పొరేట్ చేతుల్లోకి దేశ సంపద
- కార్మిక చట్టాలను కాపాడుకోవాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర - అద్దంకి :

కార్మికుల హక్కులు కాలరాసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్.వెంకటసుబ్బయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అద్దంకి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం ఏఐటీయూసీ బాపట్ల జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు షేక్ కరిముల్లా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కార్మికులకు అమలవుతున్న 44 కార్మిక చట్టాలను యధావిధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం మే 20న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమ్మెలో 40 కోట్ల మంది కార్మికవర్గం పాల్గొంటున్నారన్నారు. సమ్మెకు అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు కార్మికవర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయన్నారు. ప్రభుత్వాలు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం ఉద్యమం తరహాలో కార్మిక ఉద్యమం నిర్వహిస్తామన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులు దోపిడీ చేయకుండా రక్షించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్స్‌కు సంబంధించి వేతన సవరణ చేయకపోవడాన్ని నిరసిస్తూ మే 5న ఏఐటీయూసీ నిరసన దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్కీము కార్మికులు,ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనాలు పెంచి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. మే డే వేడుకలను వాడ వాడలా జండా ఎగరవేసి ఘనంగా నిర్వహించాలని కార్మికులకు మిగతా 2 లో ...

సీఎం జన్మదిన వేడుకల్లో ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందస్తు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ నెల 20వ తేదీ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు 75 వ జన్మదినోత్సవం సందర్భంగా విదేశీ పర్యటనలో భాగంగా గురువారం ఢిల్లీకి చేరారు. ముఖ్యమంత్రిని కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, పార్లమెంట్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, కేక్ కట్ చేయించారు.

16వ ఆర్థిక సంఘం నిధులు అదనంగా రూ.100 కోట్లు కేటాయించాలి

కమిషన్‌ను కోరిన నాగులుప్పలపాడు జడ్పీటీసీ రత్నప్రభ

విశాలాంధ్ర- ఒంగోలు : వెనుకబడిన ప్రకాశం జిల్లా తాగు సాగు నీటి కోసం అదనంగా మరో 100 కోట్లు కేటాయించాలని నాగులుప్పల పాడు మండలం జడ్పీటిసి డాక్టర్ రత్నప్రభ 16వ ఆర్థిక సంఘంను కోరారు. తిరుపతిలో జరిగిన 16వ ఆర్థిక సంఘం కమిషన్ సమావేశానికి ప్రకాశం జిల్లా నుండి డాక్టర్ రత్న ప్రభ హాజరయ్యారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ వెనుకబడిన ప్రకాశం జిల్లాలో తాగు సాగు నీరుకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. జిల్లా మొత్తం ఉప్పునీరు, ఫ్లోరిన్ వాటర్ తో నిండుకొని ఉందన్నారు. 44 సిపిడబ్ల్యూఎస్ స్కీములు ద్వారా జిల్లాలోని 1150 గ్రామాలకు నీరు అందిస్తున్నారని తెలిపారు. అయితే 15వ ఆర్థిక సంఘం గ్రామాలలోని సాగు తాగు నీటి కోసం కేవలం రూ. 103 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. అయితే ఖర్చు మాత్రం రూ. 213 కోట్లు అయిందన్నారు. ఆర్థిక సంఘం ఇస్తున్న నిధులు కేవలం సిపిడబ్ల్యూఎస్ స్కీముల మరమతులకు, ఉద్యోగుల జీతభత్యాలకు మాత్రమే సరిపోతున్నాయి అన్నారు. విద్యుత్ బిల్లులు అదనంగా తమ మీద పడుతున్నాయన్నారు. ఈపాటి కే జిల్లాలో రామతీర్థం జలాశయం, గుండ్లకమ్మ ప్రాజెక్టు, వెలుగొండ ప్రాజెక్టుల ద్వారా వస్తున్న నీరు సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. పదహారవ ఆర్థిక సంఘం వెంటనే స్పందించి వెనుకబడిన ప్రకాశం జిల్లాకు అదనంగా మరో రూ. 100 కోట్లు కేటాయించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కూడా అదనపు నిధులు కేటాయించాలని కోరారు.

తాగునీటి ఇబ్బందులు రానివ్వొద్దు

విశాలాంధ్ర-ఒంగోలు : వేసవి కాలంలో జిల్లాల్లో ఎక్కడా ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సి.ఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వర్చువల్‌గా సమావేశమై ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, తాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎంఈల సర్వే, నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై సమీక్షించారు. ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డిపిఒ వెంకటనాయుడు, మైన్స్ డిడి రాజశేఖర్, సిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.విజయానంద్ మాట్లాడుతూ, వేసవి కాలంలో జిల్లాల్లో ఎక్కడా ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను లక్ష్యాల మేరకు పూర్తిచేయాలన్నారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

- మే 15 నుంచి 18 వరకు నిర్వహణ
- ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ పిలుపు

విశాలాంధ్ర - కనిగిరి: మే 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు తిరుపతి నగరంలో జరిగే 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి ప్రభాకర్ పిలుపునిచ్చారు. స్థానిక దర్శి చెంచయ్య భవనం నందు గురువారం జాతీయ మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతీయ మహాసభలకు దేశం నలుమూలల నుంచి యువకులు, నిరుద్యోగులు, అధిక సంఖ్యలో పాల్గొంటారన్నారు. దేశంలోని 29 రాష్ట్రాల నుంచి జాతీయ మహాసభలకు ప్రతినిధులుగా యువకులు హాజరవుతున్నారని తెలిపారు. మే 15వ తేదీన వేలాది మంది యువతతో ర్యాలీ నిర్వహించబడుతుందని తెలిపారు. ర్యాలీ అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ చేస్తానని చెప్పి యువకుల ఓట్లతో గద్దెనెక్కి గట్టెక్కిన తర్వాత తెప్ప తగలేసిన చందంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కారు చౌకగా ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కట్ట పెడుతున్నారని అన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ నుంచి దేశంలోని యువతకు ఉద్యోగాలు కల్పించాలని, సమగ్ర యువజన విధానం అమలు చేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలని. ఈ మహాసభలలో అనేకమైన తీర్మానాలు చేయబోతున్నట్లు తెలిపారు. అలాగే భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు ఈ మహాసభ వేదిక కానుందని మహాసభకు అధిక సంఖ్యలో యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పూర్ణచంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ ఇస్రాజ్, షేక్ బాషా పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించాలి

ఎస్పీ ఏ.ఆర్ దామోదర్

విశాలాంధ్ర-మార్కాపురం : ఎఫ్ ఎస్ ఎల్ డైరెక్టర్ ఐజి బాలరాజు జిల్లాలో జరిగిన నేర సమీక్ష సమావేశమును జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో సిసిటిఎన్ఎస్ ద్వారా పర్యవేక్షించారు. నేరాలు చేదించుటకు సాంకేతికతను అందిపుచ్చుకోనేందుకు పలు సూచనలు తెలియజేశారు. సాంకేతికను బాగా ఉపయోగించుకొని ప్రకాశం జిల్లా మంచి పురోగతి సాధించిందని జిల్లా ఎస్పీని అభినందించారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ సూచించారు. నెలవారీ నేర సమీక్షలో భాగంగా జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ గురువారం మార్కాపురంలోని సౌజన్య కన్వెన్షన్ హాల్‌లో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై జిల్లా ఎస్పీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్టేషన్ పరిధిలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, శారీరక నేరాలు, ప్రాపర్టీ నేరాలు, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, ఎన్‌బిడబ్ల్యుఎస్,ఎఫ్ఎస్ఎల్, ఆర్ఎఫ్ఎస్ఎల్ పెండింగ్, సీసీటీఎన్ఎస్ ఎంసీఆర్ కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదట్లోని అంశాలపై పోలీస్ అధికారులతో సమీక్షించి ఎస్పీ పోలీస్ అధికారులకు పలుసూచనలు, సలహాలు చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి సంఖ్యను తగించేలా కృషి చేయాలన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మీ నారాయణ, సాయి ఈశ్వర్ యశ్వంత్, నాగరాజు, రమణ కుమార్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డీసీఆర్‌బి సీఐ దేవ ప్రభాకర్, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

చూస్తూ ఊరుకోము..

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. ఎంతో చరిత్ర కలిగిన త్యాగాలు కలిగిన మేడే సాధించిన ఎనిమిది గంటల పని దినాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కార్మికవర్గంపై ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా అసంఘిటిత కార్మికులకు 35 వేలు కనీస వేతనం ఇవ్వాలని కోరుతూ మే 5వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఏఐటీయూసీని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులు, కర్షకులు, శ్రమజీవుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందన్నారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు తన్నీరు సింగరకొండ, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే ముస్తఫా, అంగన్వాడి జిల్లా కన్వీనర్ వాణిశ్రీ, ప్రభుత్వ పాఠశాలల ఆయాల జిల్లా కన్వీనర్ సుజాత, బాపట్ల, అద్దంకి,చీరాల నియోజక వర్గాల ఏఐటీయూసీ అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు,కెవిఎల్‌డి ప్రసాద్, డి.నాగేశ్వరరావు, కార్యదర్శి బాసి పైడయ్య, భవన నిర్మాణ సంఘం చీరాల నియోజకవర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్‌బాబు, ఆటో సంఘం నాయకులు మరియబాబు, అంగన్వాడీ సంతమాగులూరు సెక్టార్ నాయకులు కోటేశ్వరమ్మ, ఏస్తేరురాణి తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు సమీపంలో ఎయిర్‌పోర్ట్

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన విషయం విధితమే. దీనిలో భాగంగా గత రెండు నెలల క్రితం కేంద్రం నుంచి ఎయిర్‌పోర్టు అథారిటీ కమిటీ ఆ ప్రాంతంలోని భూములను పరిశీలించారు. ఆ ప్రాంత భూముల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ఫీజుబుల్టి సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా ఒంగోలుతో పాటు రాష్ట్రంలో ఏడు మినీ ఎయిర్‌పోర్టులకు కేంద్ర ప్రభుత్వం బుధవారం గజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర రైల్వే మంత్రి మన రాష్ట్రానికి చెందిన కింజారపు రామ్మోహన్‌నాయుడు కావడం కూడా ఒంగోలు ఎయిర్‌పోర్టు మంజూరుకు కలిసొచ్చినట్లు చెప్పుకోవచ్చు. గత కొంతకాలంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఒంగోలు సమీపంలో ఎయిర్‌పోర్టు కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. మరోపక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి అనేక దఫాలు ఎయిర్‌పోర్టుపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి సిఫార్సులు పంపించడం ఎయిర్‌పోర్టు మంజూరు చేయించుకోవడంలో ఎంపీ, ఎమ్మెల్యే కృషి వల్లే సాధ్యపడినట్లు పలువురు రాజకీయ నాయకులు తెలుపుతున్నారు. ఒంగోలు సమీపంలో ఎయిర్‌పోర్టు అవసరం కూడా ఎంతైనా ఉంది. వెనుకడిన ప్రకాశం జిల్లాలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గ్రానైట్ గెలాక్సీ, రాష్ట్రంలో 80 శాతం పండే పొగాకు, సుబాబుల్, జామాయిల్‌తో పాటు ఆక్వా, మామిడి ఉత్పత్తులు కూడా ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి గాంచినవి. వ్యాపార వాణిజ్య లావాదేవీలు ప్రకాశం జిల్లా నుంచి గత 50 సంవత్సరాల నుంచి జరుగుతున్నవి. నెల్లూరు కూడా ఇండస్ట్రియల్ కారిడార్‌కు పెట్టింది పేరు. ఈ నేపథ్యంలో ఒంగోలు సమీపంలో ఎయిర్‌పోర్టు నిర్మాణం జరిగితే హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై, విశాఖపట్నం వంటి ప్రాంతాలకు గంటల వ్యవధిలోనే ప్రయాణాలకు సులభతరం అవుతుంది. జనాభా పెరగడం ప్రయాణాలు అంతకుమించి పెరగడం ప్రస్తుతం ఉన్న జీవనశైలిలో వేగంగా ప్రయాణాలు అవసరమున్న నేపథ్యంలో ఒంగోలు సమీపంలో మినీ ఎయిర్‌పోర్టు మంజూరు కావడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సాగర్ నీటి సమస్యపై ధ్వజమెత్తిన సభ్యులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో సాగర్ నీటి సరఫరా సక్రమంగా జరగడంలేదని దీంతో గ్రామాలలోని ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని పది నెలలలో ఒక్క సమావేశానికి కూడా హాజరు రాలేదని ఎన్ఎపి, ఏఈ శ్రీరామ్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు మెట్టు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల ఉడుముల రామనారాయణరెడ్డి, వద్దిమడుగు ఎంపీటీసీ వెలుగొండయ్య, గనివానిపాడు మునగపాడు సర్పంచులు ధ్వజమెత్తారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం ఎంపీపీ ఎం మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కొనకనమిట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారుల పనితీరును నిలదీశారు. గ్రామాల్లో పైపులైన్లు పగిలిపోయి మరమ్మత్తులు గురైతే సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గనివానిపాడు గ్రామానికి మూడు సంవత్సరాల నుంచి సాగర్ నీటి సరఫరా జరగటం లేదని దానిపై చర్యలు ఏమిటని ప్రశ్నించారు. గ్రామాల్లో సాగర్ నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో పలు గ్రామాలకు ఉపాధి హామీ పనులు కల్పించ లేదని ఇప్పటివరకు జరిగిన పనుల్లో గతంలో చేసిన పనులను ఇప్పుడు కూడా ఆ పనులని చేసినట్లు చూపించి వేరే గ్రామాల్లో ఉన్న వారి పేర్లు మీద మస్టర్లు వేసి డబ్బులు దండుకుంటున్నారని ఏపీ ఓ బులెన్న రావు నిలదీశారు. మండల పరిషత్ తీర్మానాలు లేకుండా పనులు మంజూరు ఎలా చేశారని మాజీ ఎంపీపీ రామనారాయణరెడ్డి ప్రశ్నించారు . పనులపై ఏపీఓ పర్యవేక్షణ లేదని వారు ఆరోపించారు వేసవిని దృష్టిలో ఉంచుకొని కొండ సమీప ప్రాంతాలలో వన్యప్రాణుల కు నీటి సౌకర్యం కల్పించాలని వాటి రక్షణకు చర్యలు చేపట్టాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మెట్టు వెంకటరెడ్డి ఫారెస్ట్ రేంజ్ అధికారి దృష్టికి తీసుకొచ్చారు. మండలంలో మద్యం బెల్ట్ షాపులు ఎక్కువగా ఉన్నాయని దీంతో మహిళలు ఆందోళన చెందుతున్నారని మద్యం షాపులు నియంత్రించేలా చర్యలు చేపట్టాలని ఎంపీపీ మురళీకృష్ణ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. జడ్పిటిసి ఏడుకొండలు మాట్లాడుతూ వివిధ సమస్యలపై కార్యాలయాలు కు వచ్చే వారిని కార్యాలయాలు చుట్టూ తిప్పుకోకుండా వారి సమస్యలు పరిష్కరించాలన్నారు సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ జ్యోతి సుజన, ఏవో కే ప్రసన్న రంగలక్ష్మి, ఎంఈఓ ఎస్.కె దాంగే షరీఫ్, ఏపిఎం సుధాకర్ రావు, ఏపీఓ బులెన్న రావు వీఆర్ఏ ఈశ్రీనివాసులు రెడ్డి వైద్యాధికారి సురేఖ పశు వైద్యాధికారిని అమూల్య అంగన్వాడీ సూపర్వైజర్ అగ్రికల్చర్ అధికారి ఫారెస్ట్ అధికారి వారి శాఖలపై పని తీరుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ది ఈశ్వరమ్మ ఈఓఆర్డి శ్రీదేవి ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్పిటల్ వద్ద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల నిరసన

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు గురువారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి ఈ సందర్భంగా డాక్టర్ హరితకి వినతిపత్రం అందజేసి వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని. సంతనూతలపాడు పిహెచ్సి పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా పనిచేయుచున్నామని గత రెండు సంవత్సరాలుగా జీతభత్యాల విషయంలో తీవ్ర అన్యాయానికి గురయ్యామని తెలిపారు. 2023లో ఎన్ హెచ్ఎం ఉద్యోగులందరికి 23శాతం వేతన సవరణ ఇచ్చినప్పటికీ సిహెచ్ఒలుగా పనిచేస్తున్నా వేతన సవరణలు చేయలేదని ప్రతినెలా ఇవ్వాల్సిన ప్రోత్సాహాలు ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేయడం వలన తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పనిని ఆన్లైన్ చేయడంతో పని ఆధారిత ప్రోత్సాహాలలో ఉన్నటువంటి అవకతవకల ఎంతో నష్టపోతున్నామని ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏఎన్హెచ్ ఉద్యోగులతో సమానంగా వేతన సవరణ చేయాలని, ప్రోత్సాహాలను క్రమ బద్ధీకరించాలని ఈపీఎఫ్లో పునరుద్ధరించాలని క్లినిక్ బకాయిలను వెంటనే చెల్లించాలని హెచ్ఆర్ పాలసీ ఇంక్రిమెంట్ ట్రాన్సర్ ఎక్స్ గ్రేషియా సెలవులు మొదలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓలు ఏపీఎంసీఏ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎన్ జీవనజ్యోతి బి.ఆదిత్య ఏ శృతి లేఖ ఎం అనుషా ఆర్ శ్రావ్య కళ్యాణి పాల్గొన్నారు.

21 నుంచి ఎన్టీఆర్ ఓపెన్ టెన్నిస్, క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గరిమెనపెంట గ్రామంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో దాతలు టిడిపి నాయకుల సహకారంతో ఈనెల 21వ తేదీ నుంచి ఎన్టీఆర్ ఓపెన్ టెన్నిస్, క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరుగుతాయని ఆర్గనైజర్ గుంటి నెహెమ్యా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ. 35000లు రెండో బహుమతి రూ. 25000 మూడో బహుమతి రూ 15000 అందజేయడం జరుగుతుందని, ప్రతి మ్యాచ్కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఉంటుందన్నారు. 1000 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి పోటీల్లో పాల్గొనాలన్నారు. బాలు కమిటీ వద్దనే కొనుగోలు చేయాలని తుది నిర్ణయం ఎంపైర్లకు ఉంటుందని ఈ నిబంధనలను పోటీల్లో పాల్గొనే జట్లు పాటించాలన్నారు.

అంధుల పాఠశాలకు బెడ్లు, నూతన వస్త్రాలు వితరణ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు కర్నూల్ రోడ్లోని రావి అంజయ్య బజార్ నందు గుడ్ న్యూస్ మినిస్ట్రీ వారి అందులో పాఠశాల నందు ఫాదర్ డిఎస్ పాల్ ఆర్థిక సహకారంతో 25 మంచాలు, ప్యూర్ పై వాటర్ రవి పాఠశాలలోని విద్యార్థులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మానవతా సేవా సంస్థ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ అంధులైన విద్యార్థులు చదువుల్లో బాగా రాణిస్తున్నారు అని వీరి చదువుకు దాతలు అండగా నిలవాలని కోరారు. విద్యార్థులకు మంచాలు బట్టలు అందించి మానవత్వం చాటిన దాతలకు అభినందనలు తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో బిసి సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు సినీ నటుడు దన్నారపు మస్తానావు సంస్థ నిర్వాహకులు స్వర్ణ మోహన్ రావు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పిల్లి వెంకటేశ్వర రెడ్డి



విశాలాంధ్ర-పామూరు : మండలంలో గల వగ్గంపల్లి గ్రామానికి చెందిన పిల్లి వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. వెంకటేశ్వర్ రెడ్డి 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరి సాధారణ కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 2018 లో అప్పటి పిసిసి అధ్యక్షులు రఘువీరా రెడ్డి నాయకత్వంలో మొదటగా కనిగిరి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పదవి లభించింది. పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేయడంతో తదుపరి 2020లో ఒంగోలు పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్గా 2022లో కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త, పిసిసి సభ్యులుగా పనిచేశారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి నాయకత్వంలో షేక్ సైదా ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా పిల్లి వెంకటేశ్వర్ రెడ్డికి అవకాశం లభించింది.

ఈ అవకాశము కల్పించిన షర్మిల రెడ్డి మరియు సైదా కు అదే విధంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులైన మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ఆదేశాల మేరకు నా శక్తివంచన లేకుండా అనునిత్యం పార్టీ పురోభివృద్ధికి కృషి చేస్తానని వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

యూనిక్ అకాడమీ వార్షికోత్సవం

విద్యార్థులకు 'ఆకుపాటి' అభినందనలు

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని యూనిక్ అకాడమీ మొదటి వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని అకాడమీలో శిక్షణ పొంది నవోదయ పాఠశాలకు ఎంపికైన డి.శరణ్యను, ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. వెంకటేష్ మాట్లాడుతూ నవోదయ కోచింగ్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే మంచి ఫలితాలను సాధించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు రసూల్, పుప్పాల రాంమూర్తి నాయుడు, ఇనిస్టిట్యూట్ డైరెక్టర్లు జె వి నవీన్, ఎమ్ రాజేష్ విద్యార్థిని విద్యార్థులు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా వినుకొండ మమత

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా వినుకొండ మమత నియామితులయ్యారు. ముండ్లపాడు గ్రామంలో నివాసం ఉంటున్న వినుకొండ మమత ఇటీవల కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీకి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మమతకు పదవి దక్కడంపై ఆమె ఆనందం వ్యక్తం చేస్తుంది. ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్కి, స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి వినుకొండ మమతతో పాటు ఆమె భర్త వినుకొండ చిన్న కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టులకు నివేశన స్థలాలు

టీడీపీ ఇంఛార్జి గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు నివేశన స్థలాలు మంజూరు చేస్తామని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఆ మేరకు తహసీల్దార్ శ్రావణ్ కుమార్ని ఆదేశించారు సోమవారం తహసీల్దార్ శ్రావణ్ కుమార్ను జర్నలిస్టులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. తహసీల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నివాసాలకు అనువైన స్థలాలను జర్నలిస్టులకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఆ మేరకు దర్శి పట్టణ పరిధిలో స్థలాలను పరిశీలించాల్సిన బాధ్యత టౌన్ పరిధిలోని వీఆర్వోలకు అప్పగించారు. తహసీల్దార్ను కలిసిన వారిలో విశాలాంధ్ర రిపోర్టర్ మధు మంచి శ్రీనివాసరావు, ఏబీఎన్ బాలకృష్ణ, టీవీ9 వెంకట్, సాక్షి సర్వారెడ్డి, ఆర్టివి సైదా, వార్త కే.వి.పిచ్చయ్య, హెచ్ఎంటీవీ రాజు, ఐ.న్యూస్ సుబ్బారెడ్డి, కాంతారావు, చిన్న, శ్రీనివాసరావు, బిగ్ టీవీ రిపోర్టర్ కిషోర్, పలువురు ప్రింటింగ్ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

పోషణ పక్వాడపై అవగాహన

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని గురువారెడ్డి పాలెం గ్రామంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భవతులు బాలింతలకు పోషణ పక్వాడ పై అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో తయారయ్యే నాణ్యమైన పోషక పదార్థాలను తీసుకుంటే ఆరోగ్య సంరక్షణ కలుగునని అంగన్వాడీ టీచర్ కే రంగమ్మ ఏఎన్ఎం అంజనీదేవిలు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎన్వి రమణమ్మ ఆర్.నాగలక్ష్మి కే రంగమ్మ మహిళా పోలీస్ ప్రశాంతి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శుక్రవారం 18 । మార్చి । 2025

యర్రగొండపాలెం ఏఎంసీ చైర్మన్‌గా చేకూరి సుబ్బారావు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మండలంలోని మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన చేకూరి సుబ్బారావును టీడీపీ అధిష్ఠానం నియమించింది. పార్టీ ఆవిర్భావం నుంచి సుబ్బారావు టీడీపీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తున్నారు. 2001, 2006లో మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్గా పనిచేశారు. 2020 నుంచి నేటి వరకు యర్రగొండపాలెం టీడీపీ మండల అధ్యక్షుడిగా కొన సాగుతున్నారు. ఎరిక్షన్బాబుకు ప్రధాన అనుచరుడుగా ఉన్నారు.

టీడీపీ కార్యకర్తల హర్షం : ఏఎంసీ చైర్మన్‌గా సుబ్బారావును అధిష్ఠానం నియమించిన విషయం తెలియగానే టీడీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం ఎదుట టీడీపీ కార్యకర్తలు బాణ సంచా పేల్చి, స్వీట్లు పంచుకున్నారు.

కొమరోలు పోలీస్ స్టేషన్‌కు డ్రోన్ కెమేరా అందచేసిన ఎన్ఆర్ఐ

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పోలీస్ స్టేషన్‌కు ఓ ఎన్ఆర్ఐ రూ.2 లక్షలు విలువ చేసే డ్రోన్ కెమేరాను అందించారు. కొమరోలు మండలం పురుషోత్తముని పల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ముత్యాల రామిరెడ్డి తన సొంత నిధులతో కొనుగోలు చేసిన డ్రోన్ కెమెరాను పోలీస్ స్టేషన్ కు అందించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి సోదరుడు సుబ్బారెడ్డి డ్రోన్ కెమెరాను జిల్లా ఎస్పీ దామోదర్‌కు ఎస్పీ కార్యాలయంలో గురువారం అందించారు. ఈ సందర్భంగా రామిరెడ్డికి ఎస్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సిఐ రామకోటయ్య, కొమరోలు ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.

సోమి దేవిపల్లెలో విగ్రహాల ప్రతిష్ఠ

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని సోమి దేవి పల్లె గ్రామంలో నేడు అనగా శుక్రవారం శ్రీ గణపతి పోలేరమ్మ అంకా లమ్మ వీరభద్ర నాగులమ్మ నందీశ్వర ప్రసన్నాంజనేయ స్వామి కాశీ విశ్వనాథ మారెమ్మ పోతురాజు బొడ్డు రాయి లక్ష్మీ జగన్నాథ స్వామి శిఖర ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం అట్టహాసంగా జరుగుతుందని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం 10 గంటలకు అభిషేకం అర్చన మంగళహారతి జరుపబడుతుందని ఉదయం బండలాగుడు పందెములు కలవు ఒకటవ బహుమతి 20వేల రూపాయలు దాత శీలం వెంగల రెడ్డి రెండవ బహుమతి 15000 దాత గురక పెద వెంకటరెడ్డి మూడవ బహుమతి 10000 దాత పిక్కిలి చిన్న కృష్ణ నాలుగో బహుమతి 5000 దాత గడ్డం నడిపి రోశిరెడ్డి సహకారములతో గెలుపొందిన యడ్ల యజమానులకు పై బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు 19వ తారీకు శనివారం రాత్రి 7 గంటలకు పాట కచేరి ఆర్కెస్ట్రా ఉంటుందని ప్రథమ వార్షికోత్సవములో పాల్గొన్న భక్తులందరికీ అన్నదానం నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఎస్సీ కార్పొరేషన్ కు రుణాలు కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో డి సురేష్ బాబు కోరారు. 21 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు లోపు వారై ఉండాలని. మే 13వ తేదీలోపు సచివాలయాలు పోర్టర్ ద్వారా దరఖాస్తులు పెట్టుకోవచ్చు అన్నారు. త్వరలో మండలానికి వీటికి సంబంధించి ఎలాట్మెంట్ ఇవ్వటం జరుగుతుందని. 2025-26 వార్షిక సంవత్సరానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ పథకం ద్వారాసబ్సిడీ సబ్సిడీ రుణాలు అందజేయడం జరుగుతుందని అవకాశం అందరు వినియోగించుకొని వారు కోరారు.

కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకే లోక్ అదాలత్

విశాలాంధ్ర-గిద్దలూరు : మే 10వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ నందు ఎక్కువ కేసుల పరిష్కారం కొరకు గిద్దలూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ.ఓంకార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కేసులను త్వరితగతిన పరిష్కరించు కోవటానికి రాజీ మార్గము ఉత్తమమని తెలియజేశారు.ఇరు పార్టీలకు ఆమోదయోగ్యమైన షరతులను అవార్డుతో పొందుపరచుకోవడం ద్వారా, ఇరు పార్టీలు గెలిచినట్లు అని తెలియజేశారు. సమస్యలను సాంప్రదాయ వాతావరణంలో పరిష్కరించుకోవడం ద్వారా, సమాజంలో శాంతి నెలకొంటుందని తెలియజేశారు. సమయము మరియు ధనము ఆదా అవుతాయని, కావున కక్షిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి. మేరీ సారా దానమ్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.ఎన్.శేషశయనారెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె. ఉస్మాన్ షరీఫ్, ట్రెజరర్ ఎం. రంగారెడ్డి, సీనియర్ న్యాయవాదులు వి.వి. రామిరెడ్డి, పి.రాజశేఖర్ రెడ్డి, టి.ఈ.ఆంజనీ కుమార్,కె.హిమశేఖర్ రెడ్డి, ఎస్. వి.భాస్కరరావు, డి.సంగీతరావు, ఎస్.వి.చలపతిరావు, కె.నిరంజన్ కుమార్, సిహెచ్ పోలయ్య, బి.ప్రకాశ్, మొగల్ హాజరాంబి, కె పోలయ్య, బి.ఐ జాక్, ఏ. తిరుమల ప్రసాద్, జూనియర్ న్యాయవాదులు ఎం. పిచ్చయ్య డి.సంధ్యారాణి, పి.లావణ్య, బి. రాజ్ కుమార్ నాయక్, వి.వి.ఎన్ సుధీర్ కుమార్, రంగమోహన్, డి. సిద్దయ్య , కె. విక్రమాదిత్య రెడ్డి, యస్.కె.ఫాజిల్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధన రావు. పాల్గొన్నారు. కక్షిదారుల సౌకర్యార్థమై గిద్దలూరు నగర పంచాయతీ వారి సౌజన్యంతో కోర్టు ప్రాంగణం నందు చలివేంద్రమును న్యాయమూర్తులు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ చలివేంద్రమును ప్రారంభించారు.

జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా పందిటి హరీష్

విశాలాంధ్ర-పామూరు రూరల్ : ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన టిడిపి నాయకులు పందిటి హరీష్‌ను ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట హనుమంతరావు నియమించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువకులు, ఉత్సాహవంతుడైన హరీష్‌ను ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా నియమించడం మంచి పరిణామన్నారు. యువకులు ఆర్యవైశ్య సంఘాల్లోకి రావడం ఆర్యవైశ్య సమాజానికి మంచి జరుగుతుందని అన్నారు. హరీష్ మాట్లాడుతూ ఉపాధ్యక్షులుగా నియమించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట హనుమంతరావుకు, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వర్లుకు, ఆర్యవైశ్య జిల్లా సంఘానికి, పామూరు మండల ఆర్యవైశ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశు ్యలకు సేవలందించడంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు హరీష్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనువాసులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముప్పల శ్రీనివాసులు, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదును వేగవంతం చేయండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు వేసవికాలంలో సాగుచేసిన పంటలను ఈ పంట ద్వారా పంట నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో గురువారం వేసవిలో సాగు చేసిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో సాగు చేసిన అపరాలు, నూనె గింజ పంటలు, పచ్చి రొట్ట పైర్లను పంట నమోదు చేయించుకొనుటకు రైతులు రైతు సేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకు లను సంప్రదించి ఈ పంటలో నమోదు చేయించుకోవాలన్నారు. ఈ వేసవి పంట నమోదు ఏప్రిల్ 30వ తేదీతో ముగుస్తుందని తెలియజేశారు. అదేవిధంగా 2025- 2026 సంవత్స రంనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మండలాల వారీగా భూసార పరీక్ష ఫలితాల కొరకు మట్టి నమూనా సేకరణ లక్ష్యాలను నిర్దేశించడం జరిగింది. అందులో భాగంగా 2025- 2026 సంవత్సరంలో ముండ్లమూరు మండలానికి 935 మట్టి నమూనాలను సేకరించినందుకు ఆదేశాలు జారీ అయ్యాయి. గ్రామ వ్యవసాయ సహాయకులు మీ మీ పరిధిలోని గ్రామాలలో మట్టి నమూనా లక్ష్యాలను మే 15వ తేదీలోగా పూర్తి చేసి ఒంగోలు భూసార పరీక్షా కేంద్రాలకు పంపించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వేమూరి శ్రీ కీర్తి, రైతులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయురాలు ఎల్ మాధవి లత అన్నారు. మండలంలో పసుపుగల్లు, చింతలపూడి, ముండ్లమూరు గ్రామాల్లో గల ఆరు పాఠశాలలను గురువారం ఉపాధ్యాయులు సందర్శించారు. నేను బడికి పోతా అనే కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న విద్యను గురించి పిల్లల తల్లి దండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థుల పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా అయ్యా నే బడికి పోతా, ఓరయ్యా నే బడికి పోతా అంటూ పాట రూపంలో చెబుతూ ప్రభుత్వ పాఠశాలల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే హజరత్ అలీ, శ్రీనివాసరావు, చక్రపాణి, భావన్నారాయణ, శివరామ కోటేశ్వరరావు, ఏడుకొండలు రెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మిట్టపాలెంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : త్రిపురాంతకం మండలం మిట్టపాలెం గ్రామంలో ఘర్షణ చోటుచేసుకుంది. ఐదుగురికి తీవ్రగాయలయ్యాయి. మద్యం బెల్టుషాపు విషయమై బుధవారం రాత్రి టీడీపీకి చెందిన రెండు వర్గాలు రాళ్లు రువ్వుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామంలోని బీసీ వర్గానికి చెందిన ఒక వ్యక్తి ఇటీవల జరిగిన వేలంలో రూ.2.80 లక్షలకు బెల్టుషాపును పాడుకొని నిర్వహిస్తున్నాడు. ఇదేగ్రామంలో టీడీపీలోని మరోవర్గానికి చెందిన వ్యక్తి ఎలాంటి పాట లేకుండా మద్యం బాటిళ్లు తీసుకొచ్చి ఎమ్మార్పీకి విక్రయిస్తున్నాడు. దీంతో మాజీ సర్పంచ్ పూట్ల వెంకటేశ్వర్లు అనుచరులు, అలాగే మరో నేత పూట్ల సీతయ్య అనుచరులు ఘర్షణకు దిగారు. మిద్దెలు ఎక్కి బుధవారం రాత్రి రాళ్లు రువ్వుకున్నారు. ఈ ఘటనలో సీతయ్య అనుచరులు ఎలమర్తి శ్రీనివాసరావు, పూట్ల మాధవి, చిన్న ఆంజనేయులు, హనుమంతరావులకు గాయాలైనట్లు తెలిపారు. పూట్ల వెంకటేశ్వర్లు అనుచరుల్లో శాఖమూరి వెంకటేశ్వర్లుకు గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని చికిత్స కోసం వైద్యశాలలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు రాత్రి 9.30కు మిట్టపాలెంకు చేరుకొని పోలీసు టికెట్ ఏర్పాటు చేశారు. వైద్యశాల నుంచి రిపోర్టు వస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని త్రిపురాంతకం ఎస్ఐ తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - పర్చూరు : స్థానిక బొమ్మల కూడలి వద్ద, వై.జంక్షన్ వద్దగల ఆంజనేయ స్వామి గుడి వద్ద ఉచిత మంచినీటి చలివేంద్రంను స్థానిక సర్పంచ్ మల్లా అంజమ్మ ప్రారంభించారు.కార్యక్రమం సపోర్ట్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమం రోటరీ క్లబ్,సపోర్టు(పర్చూరు గంగ) వారు వేసవి దృష్ట్యా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రారంభించడం జరిగింది. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తోకల కృష్ణమోహన్,కోమటి ఆంజనేయులు,సభ్యులు,కొల్లా శివరామకృష్ణ ప్రసాద్, కోట హరిప్రసాదరావు,కోట శ్రీనివాసరావు,గడ్డిపాటి శ్రీనివాసరావు,పాబోలు వెంకటేశ్వర్లు,కాసా అశోక్ కుమార్,పోలిశెట్టి చంద్రశేఖర్, పాబోలు ఉదయభాస్కర్,మున్నంగి వెంకటసుబ్బయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

విశాలాంధ్ర - వేమూరు : మండల కేంద్రం వేమూరు గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు పిల్లి మనోజ్ సంధ్యారాణిల కుమార్తె లారాస జన్మదినం పురస్కరించుకొని వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు అందచేశారు. విద్యార్థులకు దాతల తరపున పిల్లి ఆంజనేయ ప్రసాద్,దేవరపల్లి డేవిడ్ రాజ్ చేతుల మీదగా ఉచితంగా సైకిళ్లు అందించారు. కార్యక్రమంలో పిల్లి శేఖర్,దాసు తదితరులు ఉన్నారు.

పోస్టుమాన్ సస్పెండ్

విశాలాంధ్ర - పర్చూరు : ప్రభుత్వ నగదుని తన స్వంత అవసరాలకు రూ.27,300 వాడుకున్నందుకు నాగులపాలెం పోస్టుమాన్‌ను సస్పెండ్ చేసినట్లు చీరాల అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ జి.శ్రీనివాసరావు గురువారం తెలిపారు.విచారణ అనంతరం ఆయనపై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించినట్లు తెలిపారు.నగదుని రికవరీ చేయనున్నట్టు చెప్పారు.ఇదిలావుండగా పూనూరు పోస్టుమాన్‌పై కూడ పలు ఆరోపణలు వచ్చినట్లు తెలిసింది.గ్రామానికి చెందిన ఓ రిటైర్డ్ ఉద్యోగి పూనూరు పోస్టాఫీసులో నెలకు రూ.5000 ఆర్డీ కడుతున్నారు.ఇటీవల అనారోగ్యంతో ఆయన విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.అతనికి సంబంధించిన ఆర్డీ పుస్తకాలు అన్నీ పోస్టుమాన్ వద్ద పూనూరులోనే ఉండి పోయాయి.అతను ఐసీయూలో ఉన్నప్పుడు రెండు సార్లు రూ.20 వేలు,రూ.20 వేలు డ్రా చేసినట్లు ఫోన్‌కి మెసేజ్ రావడాన్ని అతని భార్య గమనించింది.ఐసీయూలో ఉన్న వ్యక్తి నగదు ఎలా డ్రా చేస్తాడన్న అనుమానంతో ఆమె పూనూరు పోస్టుమాన్ వద్దకు వెళ్ళి అతన్ని నిలదీసినట్లు తెలిసింది.అతను సమాధానం చెప్పకపోవడంతో అతనిపై కూడ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

కృష్ణా నదిలో మునిగి ఇద్దరు యువకులు మృతి

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని పెనుమూడి కృష్ణానదిలో స్నానం చేసేందుకు దిగిన ఐదుగురు యువకులలో ఇద్దరు యువకులు మృతి చెందినట్లు పట్టణ సీఐ మల్లికార్జునరావు తెలిపారు.వీరు గురువారం మధ్యాహ్నం కృష్ణా నదిలో దిగి స్నానం చేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు నీటి ఉధృతికి ఐదుగురు కొట్టుకొని పోతూ ఉండగా గ్రామస్తులు కాపాడి ఒడ్డుకు చేర్చారు.వీరిని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలకు తరలిస్తుండగా ఇరువురు మృతి చెందారన్నారు. మృతులు భట్టిప్రోలు మండలం వేమవరం గ్రామానికి చెందిన పెనుమాల దేవదాసు (19) తలకాయల గౌతమ్ (18) అని తెలిపారు. ఆసుపత్రి వద్ద కుటుంబీకులు, స్నేహితులు భోరన రోధిస్తున్నారు.

భూసార పరీక్షలు రైతులకు అవసరం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : నేలల్లో ఉన్న భూసారాన్ని తరచూ తెలుసుకోవడం ఎంతో అవసరమని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ రైతులు వేసవిలో మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు.దీనికోసం ఆసక్తి గల రైతులు మీ గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి వివరాలను పొందాలన్నారు.భూసార పరీక్షల వల్ల ఎరువుల వాడకంలో అనవసరపు ఖర్చులు తగ్గి భూసారాన్ని కాపాడుకోవచ్చున్నారు.రైతులు తమ పొలంలోని మట్టిని వర్షా ధార భూములతో మూడు సంవత్సరాలకు ఒకసారి,నీటి వసతి కింద మూడు పంటలకు ఓసారి పరీక్ష చేయించుకుంటే మంచిదన్నారు.పోషక పదార్థాల గురించి కాక భూమిలోని చౌడు గుణాలను,సున్నం శాతాన్ని,నేల కాలుష్యాన్ని గుర్తించేందుకు కూడా ఈ పరీక్షలు దోహదపడతాయన్నారు.మట్టి నమూనాలను ఒక యూనిట్ విస్తీర్ణంలో ఒక చోట నుండి కాక 10 నుంచి 12 చోట్ల ఎంపిక చేసిన పొలంలో జిగ్జాగ్ పద్ధతిలో మట్టిని తీయాలన్నారు. పొలంలో వి ఆకారంలో గడ్డి జాతి పంటలైన వరి,జొన్న,మొక్కజొన్న మొదలగు పంటలకు 15 సెంటీ మీటర్ల వరకు,లోతైన వేరు వ్యవస్థ గల వేరుసెనగ, అపరాలు, కూరగాయలు మొదలగు పంటలలో 30 సెంటీమీటర్లు వరకు పారతో గుంట తీసి అందులోపై పొరనుండి కింద వరకు ఒక పక్కగా మట్టిని సేకరించాలన్నారు.భూసార పరీక్షల వల్ల ఎరువుల వాడకం తగ్గి అధిగ దిగుబడి సాధించవచ్చున్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం

జిల్లా వ్యవసాయ అధికారి రామకృష్ణ

విశాలాంధ్ర - కొల్లూరు : ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగు వేయాల్సిన అవసరం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి రామకృష్ణ పేర్కొన్నారు.కొల్లూరు మండల పరిషత్ సమావేశ ప్రాంగణంలో ప్రకృతి వ్యవసాయంపై గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మహిళా సంఘాలు ఈ ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాన భూమిక పోషించాలని తెలిపారు.ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యం గా ఉంటారన్నారు.ప్రకృతి వ్యవసాయం వలన లాభాలు ఆర్జించవచ్చని పేర్కొన్నారు.రైతులందరూ తమ సొంత భూమిలో కొంత భాగమైన రసాయన ఎరువులు పురుగుమందులు వాడకుండా పంటలు పండించాలని కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. అలాగే రసాయన వ్యర్థాలతో కలిగే దుష్ప్రభావాలను తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు నిమ్మగడ్డ రామచంద్రయ్య తమ యొక్క అనుభవాలను అందరితో పంచుకొని ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను కూడా తెలియపరిచారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రైతులు పండించిన ఆర్గానిక్ ఉత్పత్తులకు మంచి ధరలను పొంది లాభాలు గడించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసి ప్రకృతికి తోడ్పాటు అందించాలని రైతు సోదరులతో తెలియజేశారు.అందరి ఆరోగ్యం కాపాడటం రైతుల యొక్క నైతిక బాధ్యత అన్నారు.కావున రసాయనాలు లేని వ్యవసాయ ఉత్పత్తులు అందించి ప్రజలు ఆరోగ్యం బాగుండేటట్టు తోడ్పడాలని కోరారు. డీపీఎం వాణిశ్రీ, ఏపిఎం రాము,ఏడిఏ విజయ బాబు,ఏవో వెంకటేశ్వరరావు పలువురు జడ్‌బిఎన్ఎఫ్ స్టాఫ్ పి.సతీష్ బాబు, జీవీ కృష్ణ శివ నాగేశ్వరమ్మ వీరబాబు, వరదా నమ్మ,బి. సుబ్బారావు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని అనంతవరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన మురుకొండ రోశయ్య కుమారుడు,పాఠశాల పూర్వ విద్యార్థి మురకొండ సత్యనారాయణ పాఠశాల విద్యార్థులకు తాగునీటి కోసం రూ.75 వేల విలువ గల ఆరోఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారు.ఆయన తండ్రి మురకొండ రోశయ్య,తల్లి శివకుమారి ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభోత్సవం చేశారు.గత ఐదు సంవత్సరాల క్రితం మురకొండ. సత్యనారాయణ పాఠశాలకు రూ.40 వేలతో వాటర్ ప్యూరిఫైయర్ని కూడా అందజేశారు ఆటో ఖర్చుల నిమిత్తం ప్రతి సంవత్సరం రూ.40 వేలను మురకొండ సత్యనారాయణ పాఠశాలకు అందజేస్తున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు మురకొండ రోశయ్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ గోపి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రాఘవరెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి హరిదాసుల శ్రీనివాసరావు, కోశాధికారి మానుకొండ సాంబశివరావు, మండవ నరేంద్ర,పెదవల్లి రమేష్, రామేశ్వరరావు, మురకొండ ప్రసాదు,సుబ్బారావు, రత్తయ్య, అప్పారావు,గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణం

విశాలాంధ్ర - వేమూరు : తాగునీటి అవసరాల దృష్ట్యా చావలి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో రెండో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కార్యాచరణ జరుగుతుందని గ్రామ సర్పంచ్ విష్ణు మొలకల శ్రీనివాసరావు తెలియజేశారు.గురువారం గ్రామపంచాయతీ వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గతంలో ఎప్పుడో వాటర్ ట్యాంక్ నిర్మాణం జరిగిందని తాగునీటి అవసరాలకు సరిపోకపోవడం, గ్రామంలో కొంత భాగం పైప్ లైన్లు కూడా లేనందున రెండో వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం కార్యాచరణ రూపొందించామన్నారు.అందుకు సంబంధించి వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే నక్క ఆనందబాబు రూ.20 లక్షల మంజూరు చేయటం జరిగిందని అందుకు సంబంధించి త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. గ్రామస్తులు గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు. పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు

విశాలాంధ్ర - రేపల్లె : ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో ఉండే సీసం కాడ్మియం వంటి లోహాల వలన నీరు,నేలలో కాలుష్యం జరిగి శ్వాస కోశ, మూత్ర పిండాల వ్యాధులతో పాటు పర్యావరణం దెబ్బ తింటుందని మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివ రావు అన్నారు.గురువారం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలలో పనికిరాకుండా ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్ గురించి పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో,ఆయా కార్యాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎంపిడిఓ యం.శోభారాణి,సబ్ రిజిస్ట్రార్ బి.కిషోర్ కుమార్,సబ్ ట్రెజరీ ఆఫీసర్ యస్.మల్లిఖార్జునరావు, శానిటరి ఇన్స్పెక్టర్ ఏ.రామచంద్రరావు,శానిటేషన్ సెక్రటరీలు సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : తాగునీటి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని ఎంత మాత్రమూ సహించబోనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఆర్ .డబ్ల్యు . ఎస్. అధికారులతో గురువారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో తాగునీరు సరఫరా అవుతున్న తీరుపై సమీక్షించారు. వచ్చే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని అధికారులను, సిబ్బందిని ఆమె ఆదేశించారు. అవసరమైన ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. అవసరమైన మోటార్ల మరమ్మతులు, విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఆయా విషయాల్లో ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్థానికంగా ఉన్న రక్షిత మంచినీటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అలా కాకుండా అవసరం లేని చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసినట్లు తన దృష్టికి వస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వివరాలను ప్రభుత్వం నిర్దేశించినట్లుగా ప్రత్యేక యాప్‌లో మాత్రమే నమోదు చేయాలని చెప్పారు. అలా విరుద్ధంగా నోట్ క్యామ్‌లో నమోదు చేస్తే అందుకు బాధ్యులైన అధికారులే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. తాగునీటి సమస్య ఉందని ప్రజలు కాల్ సెంటరుకుగానీ, అధికారులకుకానీ ఫోన్ చేస్తే వారితో దురుసుగా ప్రవర్తించినట్లు గుర్తిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. స్థానికంగా ఉన్న పైప్ లైన్ల మరమ్మతుల పనుల పురోగతిపై ఈ సందర్భంగా ఆమె ఆరా తీశారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, డిఈఈలు, ఏఈఈలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

యాప్‌లపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్), శక్తి యాప్‌లపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవే శ పెట్టిన మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్), శక్తి యాప్ లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన బ్రోచర్‌ను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, కమిషనర్ వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఆస్తి పన్ను రూ.కోటి చెల్లింపు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ గత మూడు సంవత్సరాలకు ఆస్తి పన్ను రూ.కోటి 73వేలను చెక్కు రూపంలో గురువారం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డికి అందజేశారు. ఈ చెల్లింపు ద్వారా 2024-2025 ఆర్థిక సంవత్సరంలో బాపట్ల పురపాలక సంఘం పన్నుల వసూళ్లలో 95శాతం అధిగమించారన్నారు. పన్నులు చెల్లించిన ప్రజలకు, పన్నుల వసూళ్లలో సహకరించిన సిబ్బందికీ కమిషనర్ అభినందనలు తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరు కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో కొమ్మినేని వెంకట్ (పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిఏ) పుట్టినరోజు సందర్భంగా భార్య కరుణశ్రీ,కుమారుడు కొమ్మినేని కార్తికేయ సాయి,కుటుంబ సభ్యులు ఆశ్రమంలో అన్నదానం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.ఆశ్రమ అధ్యక్షుడు తన్నీరు శివరాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.కొమ్మినేని వెంకట్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమర్‌నేని శ్రీకాంత్,తాటి నాగేశ్వరరావు,జెట్టి శివ,ఏలూరు క్యాంప్ ఆఫీస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

'రన్ ఫర్ రన్నర్ జీసెస్'జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఈ నెల 19వ తేది శనివారం రన్ ఫర్ రన్నర్ జీసెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎఫ్‌బ్ల్యు కోల్ తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సంఘ ప్రతినిధులతో కలిసి బుధవారం విజయలక్ష్మీపురంలో ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గేరా మణిభూషణ్, దాసరి శ్యామ్ లివింగ్టన్,గడ్డం ఏలియా,జి.జాన్వెస్లీ,కాగిత సుందరదాసు తదితరులు పాల్గొన్నారు.

సోలార్ పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలకు భూసేకరణ చేపట్టాలి

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్‌లో త్రాగునీటి సరఫరా,పరిశ్రమలకు భూసేకరణ,ఇసుక రవాణా,స్వచ్ఛ ఆంధ్ర, పరిశ్రమల స్థాపన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ ప్రాజెక్టుల నిర్మాణాలకోసం చీరాల,రేపల్లె డివిజన్‌ల్లో భూసేకరణ చేపట్టాలన్నారు.రుతుపవనాలు రాకముందు ప్రజలకు ఇసుక కొరత లేకుండా ముందస్తుగా లక్ష టన్నుల ఇసుకను సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.జిల్లా నుండి ఇతర రాష్ట్రాలకు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్టులు,నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు.జిల్లాలో ప్రస్తుతం గాజులంక-1 ఇసుక రీచ్ నుండి ఇసుక సరఫరా జరుగుతుందన్నారు.గాజులంక-2 ఇసుక రీచ్ త్వరలో ప్రారంభించడము జరుగుతుందన్నారు. జువ్వలదీన్నే ఇసుక రీచ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏజెన్సీ ద్వారా త్వరలో ప్రారంభిస్తారన్నారు.జిల్లాలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కృష్ణ పశ్చిమ కాలువల ద్వారా త్రాగునీటి ట్యాంకులకు నీరు నింపు కోవాలని ఆయన అధికారులు ఆదేశించారు.బాపట్ల పట్టణానికి త్రాగునీరు అందించే రక్షిత మంచినీటి పథకానికి కృష్ణ పశ్చిమ కాలువ ద్వారా నీటిని నింపుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.జిల్లాలో జరిగిన ఎంఎస్ఎంఇ సర్వే రివాల్యుడేషన్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.జిల్లాలో పెన్షన్లు పంపిణీలో మూడుసార్లు ఫిర్యాదులు వచ్చిన సిబ్బందిని పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వాలని అధికారులకు చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,గనులశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్,జిల్లా సరఫరాల శాఖ అధికారి విల్లీయమ్స్,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్,రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గోవుల మృతిపై కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం

బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు

విశాలాంధ్ర - బాపట్ల : కరుణాకర్‌రెడ్డి గోవుల మృతి విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నాడని బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు అన్నారు. బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బూమన కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంలో చనిపోయిన ఆవుల సంఖ్యను గురించి అబూత కల్పనలు చెబుతూ అసత్య ప్రచారం చేస్తూ దానికి ఒక రకమైన మత కులం రంగును అంటగట్టే దాని కొరకు ఒక దుర్మార్గమై ప్రయత్నం చేస్తూన్నాడన్నారు.వాస్తవానికి నాస్తికుడని ప్రకటించుకున్న భూమన కరుణాకర్ రెడ్డిని గత వైసీపీ ప్రభుత్వం టిటిడి చైర్మన్‌గా నియమించడమే ఒక పెద్ద నేరం పాపం అని భావిస్తున్నానన్నట్లు తెలిపారు. ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని దుర్మార్గాలు అకృత్యాలు చేసినందుకే ప్రజలు ఏకపక్షంగా తిరస్కరించి 151 స్థానాల నుంచి 11 స్థానాలకు దిగజార్చిన సత్యాన్ని గ్రహించాలన్నారు. టిటిడి చైర్మన్‌గా ఎవరైనా ఉండనివ్వండి దానికి మతపు రంగు లేదా మరొక కొరకు రంగు మరొక రంగు పులిమి రాజకీయ లబ్ది పొందాలని చేసేటువంటి కరుణాకర్ రెడ్డి దుర్మార్గమైనటువంటి ప్రయత్నాన్ని ఖండిస్తున్నామన్నారు. కుల,మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం కడుక్కోవడానికి చేసేటువంటి ప్రయత్నాన్ని ఖండిస్తూ దుర్మార్గ ఆలోచనలను మానుకొని ప్రజాహితమైనటువంటి కార్యక్రమాలకు నాంది పలకాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు తానికొండ దయాబాబు,ఫరీద్ మస్తాన్,మదపాటి ఆంద్రెయ, గుడిపల్లి సాంబశివరావు, యలమంద,పరిస రమేష్ గౌడ్,నాగరాజు, రాఘవేంద్ర,ప్రసాద్, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం పంచాయతీ పరిధిలోని కోసూరువారిపాలెంలో చేపట్టనున్న ఉపాధి హామీ పథకం పనులను గురువారం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,టీడీపీ నేత అనగాని శివప్రసాద్‌ల చొరవతో ఉపాధి హామీ పథకం కింద ఎన్నో పనులు శాంక్షన్ అయ్యాయని దాని నిమిత్తం నిధులు కూడా మంజూరు అయ్యాయని చెప్పారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ యాదవ్,టెక్నికల్ అసిస్టెంట్ జాఫర్,ఫీల్డ్ అసిస్టెంట్ యేమినేడి కృష్ణ ప్రసాద్,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

నాటుసారా తయారీకి పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నాటుసారా తయారీ,అమ్మకం మరియు రవాణా వంటి చర్యలకు పాల్పడినట్లయితే చర్యలు తప్పవని అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిండెంట్ బాపట్ల బి. వెంకటేశ్వర్లు అన్నారు. నవోదయం 2.0కార్యక్రమంలో భాగంగా గురువారం అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిండెంట్,బాపట్ల బి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బేతపూడి, స్టువర్టుపురం గ్రామాల్లో నాటు సారాయి గురించి గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.వివిధ నాటు సారాయి కేసులలో ముద్దాయిలుగా ఉన్నటువంటి వారి ఇళ్లకు వెళ్ళి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. బాపట్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక,బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ,వెదుల్లపల్లి సబ్ఇనిస్పెక్టర్ పి.భాగ్యరాజు,బాపట్ల ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు డి.ప్రభుదాస్, ఎస్.మౌనిక,స్టూవర్టుపురం విఆర్ఓ విజయలక్ష్మి, బేతపూడి విఆర్ఓ వలి,సిబ్బంది పాల్గొన్నారు.

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రియల్ టైం గవర్నెన్స్ ద్వారా సేవలు అందించే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రజల చేతిలో ప్రభుత్వం వాట్సాప్ అప్లికేషన్ వినియోగంపై పురపాలక సంఘ సిబ్బందికి సచివాలయ సిబ్బందికి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి అవగాహన కల్పించారు. వాట్సాప్ నెంబర్ అయిన 9552300009 ద్వారా ప్రభుత్వం అందించు సేవలను సులభతరంగా పొందవచ్చన్నారు. మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలను ప్రజలు అవగాహన కలిగించుకొని ప్రభుత్వం అందించు ధ్రువీకరణ పత్రాలను,ప్రభుత్వ బిల్లులను సులభంగా చెల్లించవచ్చని తెలిపారు. మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్ కృష్ణారెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి ఎస్.మల్లికార్జునరావు,మేనేజర్ పి.లక్ష్మయ్య,మెప్మా సీఎంఎం నర్రా సుబ్రహ్మణ్యం, పురపాలక సంఘ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **P HAFEEZ** (Old name), w/o Late **Sri Pattan Naseer Khan** Resident at Door No:16-70/1, Station Road Epurupalem, combined Prakasam District-523166, Andhra Pradesh, I have changed my name to **PATTAN HAFIZUN** (New Name) w/o Late **Sri Pattan Naseer Khan** Hereafter my name is known as **PATTAN HAFIZUN** (New Name) w/o Late **Sri Pattan Naseer Khan**

దస్తావేజు పోయినది

బాపట్ల జిల్లా, నగరం మండలం, పెదపల్లి గ్రామ కాపురస్తురాలు మద్దసాని రామారావు గారి భార్య రామకోటేశ్వరమ్మ అను నేను ది.04.03. 2025వ తేదీన పొన్నూరు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో ద.నెం. 1543/2001రుగా రిజిష్టరు కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజును సంచిలో పెట్టు తీసుకొని జిరాక్స్ కొరకు పెదపల్లి నుండి చినమట్లపూడి ఆటోలో వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పోయినది. సదరు దస్తావేజు దొరికిన వారు ఈ క్రింది **మొబైల్ నెం. 6304161938**లో సంప్రదించగలరు.

క్రికెట్ బెట్టింగ్ కేసులో వెంకట్రావు అరెస్ట్

విశాలాంధ్ర - సింగరాయకొండ : స్వల్ప కాలంలో అందలం ఎక్కాలని క్రికెట్ బెట్టింగ్ యాప్‌లతో ఛిద్రం అవుతున్న కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలను నియంత్రించేందుకు జిల్లా ఎస్పీ చేపట్టిన చర్యలలో భాగంగా సింగరాయకొండ పోలీసులు బెట్టింగ్ మోసం కేసులో మసనం వెంకటరావు ని గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలిస్తున్నట్లు ఎస్సై బి. మహేంద్ర తెలిపారు. ఆమేరకు ఆయన మాట్లాడుతూ కొంత కాలంగా సింగరాయకొండ కేంద్రంగా క్రికెట్ బెట్టింగ్ జోరుగా ఉందని దాని బాధితులనుండి వచ్చిన ఫిర్యాదుల తో జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి పెట్టి మూలాల లోకి వెళ్ళి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన వివరించారు. ప్రత్యేకించి గత రెండు మూడు సంవత్సరాలుగా బెట్టింగ్ జోరుగా సాగుతుందని దానికి సింగరాయకొండ కేంద్రంగా ఉండడం పలు సంఘటనలు చోటు చేసుకున్నా ఫిర్యాదులు చేయక పోవడంతో దానిపై పోలీస్ పూర్తి స్థాయిలో దృష్టి పెట్టలేక పోయింది. ఇటీవల హైదరాబాద్ కి చెందిన బాధితుడు ఆలస్యంగా తనకు జరిగిన అన్యాయం తన పై జరిగిన దాడి, డబ్బు అపహరణ సంఘటన పై జిల్లా ఎస్పీకి పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేయడం తో జిల్లా ఎస్పీ ప్రత్యేక చర్యలు చేపట్టి మూలాల లోకి వెళ్ళి దర్యాప్తు

చేయాలని బెట్టింగ్‌కి కారకులైన అసలు వ్యక్తులను అరికట్టాలని క్షేత్ర స్థాయి పోలీస్ అధికారులను ఆదేశించారు. కొంత కాలంగా మీడియా కూడా బెట్టింగ్ యాప్‌ల కారణంగా చోటు చేసుకున్న అఘాయిత్యాలపై వచ్చిన కథనాలతో పోలీస్ దర్యాప్తు ముమ్మరం చేసిందని పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం కొందరు బెట్టింగ్ బాధితులు, నిర్వాహకులు అదుపులోకి తీసుకొని విచారించి విడుదల చేశారు. అంతటితో ఆగని జిల్లా పోలీసు అధికారులు బెట్టింగ్ మూలల్లోకి వెళ్ళి దర్యాప్తు ముమ్మరం చేయడంతో బెట్టింగ్ ప్రధాన వ్యక్తి హైదరాబాద్ మాదాపూర్‌కి చెందిన కాంట్రాక్టర్ మాదు సంతోష్ కుమార్, ఒంగోలుకు చెందిన షేక్ సుభానితో ఏర్పడిన స్నేహంతో అడ్డదారిలో ఆర్థికవృద్ధి పొందాలని బెట్టింగ్ వ్యసనాలకి బానిస అయ్యాడు. దానితో సుభాని ద్వారా సింగరాయకొండకు చెందిన క్రికెట్ బెట్టింగ్ ప్రధాన వ్యక్తి మసనం వెంకట్రావు తో జోడి కుదిరింది అక్రమంతో అత్యాశతో అధిక మొత్తంలో బెట్టింగ్లో డబ్బు పెట్టి చేతులు కాల్చుకొని బెట్టింగ్ కి దూరంగా ఉంటున్న సతీష్ కుమార్ చెల్లించాల్సిన డబ్బు చెల్లించమని ఒత్తిడి చేయడంతో పాటు తనపై దాడి దౌర్జన్యం చేసి తన వద్ద ఉన్న డబ్బు లాక్కొని చిత్రం పెట్టినట్లు ఆలస్యంగా జిల్లా ఎస్పీకి పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడంతో బెట్టింగ్ ప్రధాన నిర్వాహకుడు పోలీసుల వలలో చిక్కుకున్నాడు అదుపులో ఉన్న ముద్దాయిని జిల్లా ఎస్పీ ఎదుట హాజరపరచడం తో మూలాల లోకి వెళ్లి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఎట్టకేలకు సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అదుపులోనికి తీసుకొని విచారించి అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. సింగరాయకొండ ఎస్సై బి మహేంద్రతోపాటు ఏఎస్ఐ మహబూబ్బాషా స్టేషన్ రైటర్ భాస్కర్ లింగం హెడ్ కానిస్టేబుల్ తిరుపతి స్వామి బెట్టింగ్ ప్రధాన వ్యక్తిని అదుపులోని తీసుకొని దర్యాప్తు చేపట్టారు. బెట్టింగ్ యాప్ కారణంగా ఎవరైనా నష్టపోయి ఉన్నా దౌర్జన్యాలకు దాడులకు గురైన అలాంటివారు జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని తగు రక్షణ పొందాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చినట్లు సింగరాయకొండ ఎస్సై మహేంద్ర తెలిపారు.

పోషణ పక్వాడపై అవగాహన

విశాలాంధ్ర - బేస్తవారిపేట : ప్రతి ఒక్కరూ పోషణ పక్వాడ పట్ల అవగాహన కలిగి ఉండాలని గలిజేరుగుళ్ల సెక్టార్ సూపర్‌వైజర్ వి. గాలెమ్మ అన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ పక్వాడపై కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు భారతి, సుకన్య, మాబున్నీ, కిశోర బాలికలు పాల్గొన్నారు.

ఘనంగా రియాజ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు: ఉమ్మడి ప్రకాశం జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం ఒంగోలులోని చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు గల ఆంజనేయస్వామి లో పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అలానే ఒంగోలులోని జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేయడం జరిగింది, 37వ డివిజన్ సుజాతనగర్ లో కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, బొందిల మధు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి కేక్ కట్ చేయడం జరిగింది,అలానే కోలాస్ పక్కన గల అన్న క్యాంటీన్లో 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసకీ నాయుడు, మహేష్, తిరుమలశెట్టి నాని ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అలానే సీతారాంపురంలోని సమత వృద్ధాశ్రమంలో ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు పళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యులు బొందిల శ్రీదేవి,ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల,దండే అనిల్ కుమార్, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

విశాలాంధ్ర - కనిగిరి: తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో 16వ ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రంలోని 15 మంది మేయర్లు ,మున్సిపల్ చైర్మన్లతో స్థానిక సంస్థలు బలప డుటకు, అభివృధి పై సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి సాధ్యమైనంత ఎక్కువ నిధులు మంజూరు చేయాలని కోరారు. కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రతిపాదనలతో మంత్రి నారాయణ కనిగిరి మున్సిపల్ కార్యాలయ భవనమునకు రూ.6 కోట్లు,

వెజిటబుల్ మార్కెట్ నిర్మాణమునకు రూ.3 కోట్లు, మటన్, ఫిష్ మార్కెట్ నిర్మాణానికి రూ.3 కోట్లు , నూతన డ్రైనేజ్ కాలువల నిర్మా ణానికి రూ .4 కోట్లు మంజూరు చేసి అభి వృద్ధికి సహకరించాలని కోరారు. నీటి సరఫరాకు జనరల్ ఫండ్ కాకుండా ప్రత్యేకంగా ఎ ఎస్ సి గ్రాంట్ విడుదల చేయా లని సమావేశానికి హాజరైన 16వ ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా డాక్టర్ అరవింద పనగరియను కోరారు.

కియా ప్రాంగణ ఇంటర్వ్యూలో రైజ్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర- ఒంగోలు: స్థానిక రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం అపిత, రైజ్ మరియు ఏ ఆర్ ఎం ఎస్ సంయుక్తంగా కియా కంపెనీ ప్రాంగణం ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల సెక్రెటరీ సిద్ధా హనుమంతరావు తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలకు ఏ ఆర్ ఎం ఎస్ తరపున హెచ్ ఆర్ వెంకటేష్, మనీష్, అపిత తరపున ఎం సత్యరత్నం, ఎస్ జనార్ధన్ రావు, మోహన్ కృష్ణ బృందం కళాశాలకు విచ్చేసి రిజిస్టర్ అయిన 170 మంది విద్యార్థులను కలిసి రాత పరీక్ష నిర్వహించారు. 42 మంది రైజ్ కళాశాల విద్యార్థులు కాగా, మరో ఆరుగురు విద్యార్థులు ఇతర కళాశాలకు చెందిన వారిని కళాశాల డైరెక్టర్ ఏవి భాస్కరరావు తెలిపారు. కియా మోటార్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల గౌరవ చైర్మన్ ఇస్టాల రంగమన్నార్, రాగా చీఫ్ అడ్వైజర్ ప్రవళిక అభినందించారు.

పేస్‌లో 'ది ఫ్యూచర్ అఫ్ సాఫ్ట్‌వేర్ టెస్టింగ్' పై టెక్నికల్ వర్క్ షాప్

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఐటీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు చెందిన "ఆటోమేట్ టు ఎలివేట్: ది ఫ్యూచర్ అఫ్ సాఫ్ట్‌వేర్ టెస్టింగ్" పై టెక్నికల్ వర్క్ షాప్ జరిగింది. ముఖ్య అతిథి గా ఏ ఎస్ ఎం టెక్నాలజీ బెంగుళూరుకు చెందిన ప్రోడక్ట్ ఇంజనీర్ మరియు డెవలపర్ ఎం ప్రతాప్ పాల్గొన్నారు. ప్రతాప్ మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్‌కు చేసే ఆటోమేషన్ పరీక్షను ఎలా వేగవంతం చేస్తుంది, మరియు వేగవంతమైన పనితీరుకు ఎలా అనుమతిస్తుందో తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సి వి సుబ్బారావు, డీన్ ట్రెయినింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే రూప అక్కెష్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ మరియు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, డీన్ ఆర్ అండ్ డి డి అనిల్ కుమార్, డీన్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ డాక్టర్ జి గణేష్ నాయుడు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాధిపతి ఎన్ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్స్ బి రాజేశ్వరి, టి హరీష్‌లు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన దుండుగులను శిక్షించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్రంలోని కాకినాడ జిల్లా శంఖవరం మండలం దళితవాడలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి,ఘోరంగా అవమానించిన దుండగులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని డిమాండ్ చేశారు.చీరాల తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి తహశీల్దార్ కె.గోపికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ జిలాని మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత,అన్ని వర్గాల ప్రజలు ఆరాధ్య దైవంగా భావించే మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్‌ను అవమానపరిచే చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మున్న,షేక్ అలీ,షేక్ అబ్దుల్ ఖాదర్,వెంకట చలపతి తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పల్లపట్ల ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.అనసూయ,ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి అన్నారు.గురువారం స్థానిక నిజాంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాల్య వివాహాల నిరోధక కమిటీ,గ్రామస్థాయిలో బాల్యవివాహాల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయకూడదని చెప్పారు. ఈ సమావేశంలో ఎంఈఓలు ఆర్.శోభ చంద్,జి.శేషు గోపాలం,మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, వీఆర్వోలు,మహిళా పోలీసులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నరేంద్రవర్మపై విమర్శలు మానుకోవాలి

టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల : మైకు చేతిలో ఉంది ఏమైనా మాట్లాడొచ్చు.. చప్పట్లు కొడతారు అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి తెలిపారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కావూరి మాట్లాడుతూ కోన రఘుపతి గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఓటర్లు ఇచ్చిన తీర్పు గౌరవించకుండా ప్రజలను రెచ్చగొట్టడం సరైన పద్ధతి కాదన్నారు. 27 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మపై విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మపై ఆరోపణలు చేయడం మానుకోవాలని ప్రెస్మీట్ పెట్టి మాట్లాడటం కార్యకర్తలతో మాట్లాడించడం చేస్తే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తానికొండ దయాబాబు,బడుగు నాగభూషణం, పసుమర్తి యలమంద,శీలం శ్రీనివాసరావు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కమిటీ జనరల్ సెక్రెటరీ విజేష్ రాజ్

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా పాలపర్తి విజేష్ రాజ్ ను నియమించడం పట్ల గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. తనను ఈ పదవికి నియమించి నందుకుగాను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదాలకు పాలపర్తి విజేష్ రాజ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతతో సక్రమంగా నిర్వహిస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాని వారు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో వరిగడ్డి వామి దగ్ధం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని కొటాలపల్లి గ్రామ పంచాయతీకి చెందిన రైతు కొండు వెంకటేశ్వరరెడ్డికి చెందిన వరిగడ్డి వామి షాక్ సర్క్యూట్ వలన నిప్పు రవ్వలు రాలిపడి మంటలు వ్యాపించడంతో వరిగడి వామి దగ్ధమైన సంఘటన కొటాలపల్లి గ్రామంలో గురువారం జరిగింది. సమాచారం అందుకున్న ఫైర సిబ్బంది వెంటనే వచ్చి మంటలు ఆర్పిన అప్పటికే పూర్తిగా దగ్ధమైపోయింది అని బాధితుడు తెలిపాడు. కొండు వెంకటేశ్వర రెడ్డి వివరాల ప్రకారం గడ్డి వామి పూర్తిగా దగ్ధమైపోయింది అని 50వేల రూపాయల నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆదుకోవాలని ఆయన కోరారు.

ఆవుల మృతి రాజకీయ లబ్ది కోసమే

విశాలాంధ్ర-దర్శి : తిరుమలలో ఆవుల మృతిని రాజకీయ లబ్ది కోసం వాడుకోవాలని ప్రయత్నించిన నీచపు పార్టీ వైసీపీ అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ రోజు రోజుకి సమాజంలో కరోనా వైరస్‌గా మారిపోయిందని, ప్రతి రోజు ఏదో అసత్య ప్రచారాలు చేసి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నదని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ఈవో జవహర్ రెడ్డి, అదనపు ఈవో ధర్మారెడ్డి మధ్య జరిగిన ఆధిపత్య పోరుతో గోశాల నిర్వహణను గాలికొదిలేశారని డాక్టర్ లక్ష్మీ విమర్శించారు. వారెవరైనా, దేవదేవుడి ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు.

కుటుంబాలకు విముక్తి కల్పించి

దోషులను కఠినంగా శిక్షించాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు

విశాలాంధ్ర - రేపల్లె : సంవత్సరాల తరబడి వెట్టి చాకిరి చేయించుకుంటూ అమ్మకాలు చేసిన వారిపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించడంతో పాటు కుటుంబాలకు విముక్తి కల్పించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం భట్టిప్రోలులోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపల్లె రూరల్ మండలం బొబ్బర్లంక ఎస్టీ కాలనీకి చెందిన నంబూరు పద్మ,ఆమె భర్త అగ్ని 15 సంవత్సరాల క్రితం ఎలిసెట్టి దెబ్బ గ్రామానికి వెళ్లిగా చెన్ను కోటేశ్వరరావు, చెన్ను వెంకటేశ్వరరావు,చెన్ను ఏగేసు,చెన్ను అశ్వేశ్వర రావులు లక్షల రూపాయలకు మనుషులను అమ్మకాలకు గురి చేస్తూ సుమారు 50 కుటుంబాల వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటూ లక్షలాది రూపాయలు సంపాదించుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా కుటుంబాల వారిని ఎలిసెటి దెబ్బలు నిర్బంధించి వెట్టిచాకిరి చేయించుకోవడంతో పాటు ఎవరైనా తమ మాట వినకపోతే కొడుతున్నారని ఆరోపించారు. ఒకవైపు వెట్టి చాకిరి వ్యవస్థను నిర్మూలిస్తామంటూ అటు ప్రభుత్వం ఇటు అధికారులు చేస్తున్న ప్రచారం పత్రికలకే పరిమితం అవుతున్నాయని ఆరోపించారు. 1976లో వెట్టిచాకిరి వ్యవస్థ రద్దు చట్టం ఏర్పడినప్పటికీ ఆచరణలో ఆ చట్టం కఠినంగా అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. ఎలిసెట్టిదిబ్బలో వెట్టిచాకిరి చేయుస్తున్న వ్యక్తులపై సమగ్ర విచారణ చేపట్టి వెట్టిచాకిరిలో మగ్గుతున్న కుటుంబాలకు విముక్తి కల్పించాలని లేకుంటే సీపీఐ ఆధ్వర్యంలో దశలవారి ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో రేపల్లె, వేమూరు నియోజకవర్గాల సీపీఐ కార్యదర్శులు గొట్టుముక్కల బాలాజీ, బందారు శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు జి.శ్రీనివాసరావు,వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : అగ్ని ప్రమాదాల వల్ల కలిగే నష్టాలు, ప్రమాదాలపై మండలంలోని పేటేరు పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అగ్ని ప్రమాదాలపై తగు సూచనలు సలహాలపై అగ్నిమాపకశాఖ అధికారి వై.సాంబశివరావు అవగాహన కల్పించారు. రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా గురువారం నాలుగోవ రోజుకు చేరింది. ప్రధాన రహదారులు వద్ద కరపత్రములు పంపిణీ చేస్తూ అగ్నిమాపక సిబ్బంది నీటితో అగ్ని ప్రమాదాలను నివారించే చర్యలపై అవగాహన కల్పిస్తూ డెమో నిర్వహించారు. రేపల్లె అగ్నిమాపక శాఖ అధికారి వై.సాంబశివరావు పర్యవేక్షణలో వారోత్సవాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది,స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై సమీక్ష

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలలో మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించారు. ప్రతి నెలలో జరిగే ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీఓ టి.చంద్రశేఖర్‌నాయుడు,డీఎస్పీ మొహమ్మద్ మొయిన్,తహశీల్దార్ కె.గోపీకృష్ణ, మునిసిపల్ డిఈ టి.రఘురామ్, ఏఈ రవికుమార్, ఒకటవ పట్టణ సీఐ సూరిబాబు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో అప్రమత్తం

విశాలాంధ్ర - రేపల్లె : ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రేపల్లెలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం ఎలక్ట్రానిక్ వ్యర్థాలు,నిర్వహణ అనే అంశంపై విద్యార్థులకు అవగాహనా సదస్సును కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిసి రవి చంద్రకుమార్ అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ గృహాలలో పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను సక్రమమైన మార్గంలో డికంపోజ్ చేయాలని కోరారు. డాక్టర్ వివి రవీంద్ర మాట్లాడుతూ విద్యార్థులు వాడే సెల్ ఫోను,టీవీ,పనికి రాని వీటిని సక్రమమైన మార్గంలో తమ ఇంటి నుండి తొలగించుకోవాలని కోరారు. ఈ వ్యర్థాల వల్ల పర్యావరణానికి నష్టం విషపూరిత పదార్థాలు నేల,నీటి ద్వారా పర్యావరణంలోకి ప్రవేశించి గాలి కాలుష్యం,జీవ వైవిధ్యం తగ్గిపోతుందన్నారు. వాతావరణ మార్పు,ఈ-వ్యర్థాల వల్ల ప్రజల ఆరోగ్యానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. విషపూరిత పదార్థాలు మానవుల శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి దారి తీస్తాయని,ఊపిరితిత్తుల వ్యాధులు,కీళ్ల నొప్పులు,సంతాన సాఫల్యత సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.దాసు మాట్లాడుతూ రీసైక్లింగ్ ద్వారా వ్యర్థాల నుండి ఉపయోగకరమైన పదార్థాలను తిరిగి పొందవచ్చన్నారు. ఈ వ్యర్థాలను పారవేసే ముందు,స్థానిక వ్యర్థాల నిర్వహణ సంస్థలతో సంప్రదించాలని కోరారు. స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర సభ్యులు డాక్టర్ ఎం. బుజ్జి బాబు, కె.బాలగురవయ్యా, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. కలెక్టరేట్ నుంచి మాట్లాడుతూ వీక్షణలో మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి ట్యాంకులకు ఈనెల 20 తేదీలోగా నీటిని నింపుకోవాలని చెప్పారు. పశువులకు అవసరమైన తాగునీటి తొట్టెలను నిర్మించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. బాపట్ల మున్సిపాలిటీలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కృష్ణ పశ్చిమ కాలువల నుండి నీటిని విడుదల చేయాలని అధికారులు కోరామని జిల్లాలోని చెరువులన్నీ పూర్తిస్థాయిలో నింపుకోవాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్,రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై హర్షం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎస్సీ వర్గీకరణకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపినందుకు ఎస్సీ సామాజికవర్గ నాయకులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ ఆమోదం ద్వారా ఎస్సీలలోని 59 కులాల వారికి న్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మొదటినుండి వర్గీకరణపై సానుకూలంగా ఉన్నారన్నారు. అవసరమైన చర్యలు తీసుకుని వర్గీకరణ అమలయ్యేలా చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు,భాజపా ఏపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి,ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సామాజికవర్గ తెదేపా నాయకులు సురేష్,గుమ్మడి ఏసురత్నం,శరత్,జనసేన నాయకులు గూడూరు శివరామ ప్రసాద్,భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సోమేష్‌కు కందుకూరి విశిష్ట పురస్కారం

విశాలాంధ్ర - నిజాంపట్నం : కందుకూరి వీరేశలింగం పంతులు 177వ జయంతిని పురస్కరించుకుని నాటక రంగంలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న కళాకారులు, సాంకేతిక నిపుణులు, రచయితలు,దర్శకులకు తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయిలలో కందుకూరి ప్రతిష్టాత్మక,విశిష్ట పురస్కారాలను ప్రధానం చేశారు. దీనిలో భాగంగా నిజాంపట్నం మండలం బొర్రావారిపాలెం గ్రామానికి చెందిన కళల కాణాచి తెనాలి కార్యవర్గ సభ్యుడు, ఎన్టీఆర్ పురస్కార గ్రహీత లుక్కా సోమేష్‌కు కందుకూరి విశిష్ట పురస్కారాన్ని అందజేశారు. లుక్కా సోమేష్ ఎన్నో సంవత్సరాలుగా నాటక రంగంలో కొనసాగుతూ నాటక రంగ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్ర,రాష్ట్రేతర ప్రాంతాలలో నాటక ప్రదర్శనలు ఇచ్చి ఎంతో గుర్తింపు తెచ్చుకుని ఎన్నో అవార్డులు,రివార్డులు సన్మానాలు పొందారు. ఈ సందర్భంగా కందుకూరి విశిష్ట పురస్కారాన్ని అందుకున్న లుక్కా సోమేష్‌కు టీడీపీ నేత అనగాని శివప్రసాద్,రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు,జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య,తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము,సర్పంచ్ కేసన నాగ ముత్యాలమ్మ సోమయ్య,ఎంపీటీసీ గుడారంకమ్మ సురేంద్ర ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పురస్కారాలను మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు.

చేనేతల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చేనేతల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేనేత జౌళి శాఖ ఏడి నాగ మల్లేశ్వరరావుకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేనేతలకిచ్చిన వాగ్దానాలు అమలు జరగడం లేదన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు విషయంలో గత వైకాపా ప్రభుత్వం అనుసరించిన మార్గదర్శకాలే ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తున్నందువల్ల షెడ్డు కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. విడుదల చేశామని చెబుతున్న థ్రిఫ్ట్ ఫండు రూ.ఐదు కోట్ల కార్మికులకు చేరలేదని,ఇస్తామన్న యార్న్ సబ్సిడీ పావలా వడ్డీ రిబేట్ బకాయిలు తదితర సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరగడం లేదన్నారు. వర్క్ షెడ్ నిర్మించుకున్న చేనేత కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 60 వేలు బకాయి రాలేదన్నారు. జీఎస్టీ రద్దు చేస్తాం అన్న ముఖ్యమంత్రి హామీ అమలు కాలేదన్నారు. చేనేతలకు రూ. 200 కోట్ల కేటాయించాలని,నేతన్న నేస్తం ప్రతి చేనేత కార్మికుడికి అందజేయాలని,నూలు రేట్లు 2021 నాటి ధరలకు తగ్గించాలని,11 రకాల చేనేత రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు జరపాలన్నారు. గద్దె హేమసుందర్‌రావు మురుగుడు సత్యానా రాయణ, మురళీకృష్ణ,గట్టు నరసింహారావు,ప్రసాదరావు ,బాబురావు,పి. కొండయ్య తదితరులు పాల్గొన్నారు.